కూనవరంలో ముమ్మరంగా ఉపాధి పనులు


ఉపాధి మస్తర్లు పరిశీలిస్తున్న సర్పంచ్ ఈశ్వరి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కూనవరం పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.400 మంది ఉపాధి కూలీలు పంట కాలువలు, పంట బోదెలు, మురుగు కాలువల పూడికతీత వంటి పనులు చేస్తున్నారు. శనివారం కూలీలు చేస్తున్న ఉపాధి పనులను సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి పరిశీలించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మస్తర్లను తనిఖీ చేసిన సర్పంచ్ ఈశ్వరి ఉపాధి ఫీల్డ్అసిస్టెంట్ బడుగు దేవానందంకు పలు సూచనలు ఇచ్చారు.

మాది పేదల ప్రభుత్వం

- జూన్‌లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజావేదికకు హాజరైన ప్రజలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన, ముమ్మిడివరం

తమది పేదల ప్రభుత్వమని, వారి సంక్షేమమానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక సభలో ఆయన పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మలకు స్వయంగా పింఛన్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే అధిక మొత్తంలో పింఛన్లను ఇచ్చే రాష్ట్రంగా ఎపి నిలిచిందన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామన్నారు. మూడు నెలల లోపు పింఛను తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తామన్నారు. వికలాంగులకు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. రేషన్ వద్దనుకునే వారికి డిబిటి పద్ధతిలో నగదు ఇస్తామన్నారు.

కోనసీమ ప్రజలు ఎక్కువగా రైస్ తినడం వల్ల డయాబెటీస్‌కు గురవుతున్నారన్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడని అతనికి పింఛను మంజూరు చేస్తున్నామని తెలిపారు. బిటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరపున రూ.1.50లక్షల ఆర్థిక సాయం చేసి ఉద్యోగం ఇస్తామన్నారు. బిఎస్‌సి కంప్యూటర్స్ చేసిన సాయిలక్ష్మీచంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది జూన్‌లో డిఎస్‌సి నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తామని, అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జిఒను రద్దు చేశామన్నారు. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్‌టి రీయింబర్స్ మెంట్‌కు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. పవర్ లూమ్‌లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించామన్నారు. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయూ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించామని తెలిపారు. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలను తాము ఇచ్చామన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారని తెలిపారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారన్నారు. వారు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించామన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తామన్నారు.

మహిళల భద్రతకు శక్తి టీమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపన్నును రద్దు చేశామన్నారు. టీచర్లకు మేలు జరిగేందుకు జిఒ 177ను రద్దు చేశామన్నారు. అంగన్‌వాడీ, ఆశాలకు రూ.1.50 లక్ష మేర గ్రాట్యూటీ ఇస్తున్నామన్నారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

కోనసీమలో తలసరి ఆదాయం తగ్గిందని, అభివృద్ధిలో అనంతపురం కంటే వెనుక ఉందన్నారు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టిడిపిదేనన్నారు. ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారన్నారు. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రచారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారన్నారు. అంబేద్కర్, ఎన్‌టిఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి ఆటలు సాగనివ్వన్నారు.

గోదావరి మృతులకు రూ.2 లక్షల చొప్పున సాయం

ఇటీవ గోదావరి స్నానానికి వెళ్లి మృతి చెందిన 8 మంది యువకుల కుటుంబాలకు ఒక్కొరికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంకలో వంతెలన నిర్మాణం చేపడతామన్నారు. కుండలేశ్వరం ఫ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. చెయ్యేరులో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బిసి రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

ఇంజినీరింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- 8వ రోజుకు చేరిన సమ్మె
- సిఐటియు మద్దతు

శిబిరాన్ని సందర్శించిన కృష్ణవేణి, యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - మండపేట

ఇంజినీరింగ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి అన్నారు. మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 8వ రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరంలో కార్మికులు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని ఇంజినీరింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కోశాధికారి కృష్ణవేణి, యూనియన్ నాయకులు, సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వారాంతంలో తమ కుటుంబ సభ్యులతో గడిపేందుకు ఆదివారం సెలవు దినంగా ప్రకటించాలన్నారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాలపర్తి సుబ్బరాజు, కొమరపు నరేంద్ర, బంగారం కొండ, రాజు పెందుర్తి లావరాజు, రాగోలు చిరం జీవి, మణికంఠ, ఇంజినీరింగ్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

100 మందికి ఉచిత వైద్య పరీక్షలు

రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు రోటరీ క్లబ్ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాజోలు రోటరీ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడ్ యునైటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో వైద్యులు ఉదయ్ కుమార్, సుధీర్, ప్రవీణ్ రావు, లక్ష్మీ వైద్య సేవలు అందించారు .ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు దార్ల పెదబాబు, నామన షణ్ముఖ్, కసుకుర్తి రామకృష్ణ, చిట్నీడి లక్ష్మణ రావు, మహ్మద్ కిశ్వర్, ఐ.సూర్యనారాయణ మూర్తి, నార్కిడిమిల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అమలాపురం పార్లమెంటు వైసిపి పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం ఆమె చెముడులంక వైసిపి కార్యాలయం వద్ద స్థానిక నేతలతో కలిసి వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ జూన్ 4న జరిగే కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్లో గల నియోజకవర్గ స్థాయిలో వైసిపి శ్రేణులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బురదలోని నిలిపిన వాహనాలు

బురదమయంగా పార్కింగ్

వాడపల్లిలో యాత్రికులు అవస్థలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ నగర్ సమీపంలో ఉన్న పార్కింగ్ శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వర్షం నీరు నిలిచిపోయి బురదమయంగా మారింది. దీంతో శనివారం యాత్రికులు అవస్థలు పడ్డారు. అధికారుల అంచనాకు మించి యాత్రికులు రావడం, బురదలో కార్లు దిగిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాత్రికుల రద్దీ దృష్ట్యా శ్రీనివాస ప్రాంగం ణంలో పార్కింగ్ను ఆరు ఎకరాలలో ఏర్పాటు చేశారు. లొల్ల రజక పేట నుంచి ఏటిగట్టు మీదుగా వాహనాలను నూతనంగా ఏర్పాటుచేసిన పార్కింగ్‌లోకి తరలిస్తున్నారు. ఇప్పటికైనా పార్కింగ్ను గ్రావెల్ తో పటిష్టం చేసి వాహనాలను నిలుపుకునేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని యాత్రికులు కోరుకుంటున్నారు..

పనులు చేపడతాం

పార్కింగ్ అభివృద్ధి పరిచేందుకు చుట్టూ ప్రహరీ నిర్మించి, పార్కింగ్లో వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రావెల్‌తో పటిష్టపరిచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించామని వాడపల్లి ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. వాహనాలు నిలుపుకునేందుకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామన్నారు.

కార్టూ'నిజం'



ఉపాధి బకాయిలు తక్షణమే చెల్లించాలి

కామనగరువులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సుమారు 7 నుంచి 8 వారాలు ఉపాధి హామీ బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 2న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక సంఘ నాయకులు పి.శివ, దైవవాణి పిలుపునిచ్చారు. ఉపాధి పర్యటన లో భాగంగా శనివారం అమలాపురం మండలం కామనగరువు గ్రామపంచాయతీ పరిధిలోని కరకాయ పేట ఉపాధి కూలీలతో సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గతంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించే వారని, టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీరు,మజ్జిగ ఇచ్చేవారని అలాగే మేట్లకు ప్రోత్సాహం రూ.5 ఇచ్చేవారని అన్నారు. గతంలో ఒక్కపూట పని చేయించేవారని కానీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మొత్తం సదుపాయాలని రద్దు చేసిందన్నారు. ఒక్క పూట పని రెండు పూటలా మస్తరువేయాలని నిబంధన పెట్టారని దీనికి మూలం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కూలీలు అంతా పోరాడి ఉపాది చట్టాని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి రత్నకుమారి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలు చెల్లించని ప్రభుత్వం

ఉప్పలగుప్తం: ఆరు వారాల నుంచి ఉపాధి కూలీ పనులు చేస్తున్న తమకు ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపల్లి పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గెడ్డం స్వరూప రాణి, మాజీ సర్పంచ్, సీనియర్ దళిత నాయకుడు గెడ్డం సురేష్ బాబుకు తమ సమస్యలను వివరించారు. సుమారు 6 వేల మంది గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్నట్టు తెలిపారు .తమకు ఇతర ఉపాధి మార్గాలు లేవని కేవలం ఉపాధి పనులపై ఆధారపడి కుటుంబాలు నడుపుకుంటున్నామన్నారు. ఆరు వారాల నుంచి చేసిన ఉపాధి కూలీ పనులకు ఒక్కరోజు వేతనం కూడా చెల్లించకపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని సర్పంచ్ స్వరూప రాణి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గెడ్డం సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ ఇంజే సుధాకర్,గ్రామ పెద్దలు ఉన్నారు.

సరిపల్లిలో బకాయిలు ఇవ్వాలని కోరుతున్న ఉపాధి కూలీలు

కాలిబాట వంతెనకు శంకుస్థాపన

విలసవిల్లి - గోకనవిల్లి గ్రామాల మధ్య దసరా బుల్లోడు కోడుపై నిర్మాణం

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ఊర్మిళదేవి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి-గోకనవిల్లి గ్రామాల మధ్య ఉన్న దసరాబుల్లోడు కోడు (డ్రెయిన్)పై గ్రామాల ప్రజల అవసరార్థం కాలిబాట వంతెన నిర్మాణానికి శనివారం సర్పంచ్ సలాది ఊర్మిళదేవి శంకుస్థాపన చేశారు. విలసవిల్లి పంచాయితీ పరిధిలో ఉన్న గోకనవిల్లి గ్రామస్తులు పంచాయతీ పనులు నిమిత్తం విలసవిల్లి రావాలంటే ముమ్మిడివరం మండలం అనాతవరం, సింగరాయపాలెం, భీమనపల్లి గ్రామాల మీదుగా సుమారు ఏడు కిలోమీటర్ల మేర ప్రయాణించి రావాల్సి వస్తోంది. ఈ ఇబ్బందులు సుమారు 70 ఏళ్లగా గోకనవిల్లి ప్రజలు ఎదుర్కొంటున్నారు. విలసవిల్లి, గోకనవిల్లి గ్రామాలు పక్క పక్క గ్రామాలైనప్పటికీ ఇరు గ్రామాలకు మధ్య ఉన్న దసరా బుల్లోడు కోడుపై వంతెన లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలిబాట వంతెన నిర్మాణం చేపడుతున్న ప్రాంతంలో పెద్ద వాహనాల రాకపోకలు సాగించే వంతెన నిర్మాణం చేపట్టాలని దశాబ్దాలుగా ప్రజలు కోరుతున్నప్పటికీ ఆ పనులు జరగకపోవడంతో సర్పంచ్ ఊర్మిళదేవి కాలిబాట వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పూర్తిస్థాయిలో వంతెన నిర్మాణం చేపడితే మండలంలో విలసవిల్లి ప్రజలతో పాటు ఎస్.యానం, చల్లపల్లి, సరిపల్లి, గోపవరం, కూనవరం, సీతారామపురం, కిత్తన చెరువు, అమలాపురం రూరల్ మండలంలోని సవరప్పాలెం, వన్నె చింతలపూడి, తదితర గ్రామాల ప్రజలు అమలాపురం మీదుగా వెళ్లకుండా దగ్గర దారిలో అనాతవరం, ముమ్మిడివరం, ఐ. పోలవరం, యానం, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు వంతెన ఉపయోగపడు తుంది. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,జంగా నాగమణి, ముషిణి లింగేశ్వరరావు, పుత్సల ఏసు, నందుల సత్యశీలం రామ దుర్గాప్రసాద్, మూషిణి రాంబాబు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.1.91 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో మందేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు తైలాభిషేకాలు, ప్రసాదం విరాళాలు మొత్తం వెరసి రూ.1,91,447ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, ఇఒ నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ


కుందూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో లబ్ధిదారులకు జూన్ నెల ఫింఛన్‌ను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పంపిణీ చేశారు.

రామచంద్రపురం: ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కె. గంగవరం మండలం కుందూరు గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నమన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** వాడపాలెం, వానపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శనివారం ఉదయం ఆయన చేతుల మీద ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒకటవ తేదీన సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. **రాజోలు** టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ రాజోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు అడబాల విజయ్, కట్టా వెంకట రమణ, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, కార్యదర్శి రహమాన్ పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ చేస్తున్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు

రాజోలులో పింఛన్ అందిస్తున్న బోళ్ల వెంకటరమణ

పొగాకు అనర్థాలపై అవగాహనా ర్యాలీలు

ముక్కామల లో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడకం అనర్థాలపై అవగాహనా ర్యాలీలు శనివారం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నిర్వహించారు. పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అంబాజీపేట: అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అయా పిహెచ్‌సి వైద్యులు డా.కె.ఎన్. శ్రీనివాస్,టి.దివ్యశ్రీ ,డా.సూర్య నగేష్ ల ఆధ్వర్యంలో పిహెచ్‌సి ల సిబ్బంది కి, స్థానికులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక కేంద్రాల సిహెచ్‌ఒలు బి.అప్పారావు, హెల్త్ అసిస్టెంట్ లు, ఎఎన్‌ఎమ్‌లు, రవికుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండలంలోని చొప్పెల్ల, పెదపల్ల పిహెచ్‌సిల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవ అవగాహనా ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ అనంత రామకష్ణ, డాక్టర్ లక్ష్మీ స్నేహ మాట్లాడుతూ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికమన్నారు హెల్త్ ఎడ్యుకేటర్ రాజా అక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్.రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని అంగర పిహెచ్ సి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ, చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ రత్నకుమారి, వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు :** నగరం, లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ, చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ స్వర్ణలత, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు

నాగేంద్రకు వైసిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు అగ్రహారం వైసిపి సీనియర్ నాయకులు రాయుడు షణ్ముఖ్ బావ కాంగ్రేగుల నాగేంద్ర ఇటీవల పక్షవాతానికి గురయ్యారు. శనివారం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలసి నాగేంద్రను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం పరిస్థితి తెలుసుకున్నారు. శ్రీనివాస్ వెంట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్, ఎం.ఎం.శెట్టి, సుబ్రహ్మణ్యం, చంటి ఉన్నారు.

పరిశీలిస్తున్న ఆర్ అండ్ బి ఎఇ వెంకటరమణ

సూర్యారావుపేట కాలువ వంతెన పరిశీలన

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నుంచి సూర్యారావుపేట వెళ్లే ఆర్అండ్‌బి రహదారిలో ఉన్న వంతెన ఇటీవల ఒఎన్‌జిసి కార్యకలాపాలతో శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై 'ప్రజాశక్తి'లో శనివారం ప్రచరితమైన కథనానికి ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే స్పందించారు. ఈ మేరకు శనివారం ఆ శాఖ డిఇ సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఎఇ వి.వెంకటరమణ, సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ వంతెన ఆధారం దెబ్బతిన్న మాట వాస్తవమే అన్నారు. దీనికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలన్నారు. అప్పటివరకు భారీ వాహనాలకు అనుమతులు నిషేధంగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఉన్నత అధికారులకు వంతెన పరిస్థితి నివేదించి మరమ్మతులకు ఎస్టిమేట్లు తయారుచేసి పంపిస్తామన్నారు. అలాగే అనుమతులు వచ్చిన వెంటనే వంతెన మరమ్మతు పనులు చేపడతామన్నారు. అప్పటివరకు గ్రామస్తులు జాగ్రత్తగా రాకపోకలు సాగించాలన్నారు. అలాగే ఈ వంతెనపై భారీ వాహనాల రాకపోకలకు తావు ఇవ్వలేమని, అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ప్రమాదం పొంచి ఉన్నట్లు తెలిపారు. అలాగే భారీ వాహనాలను నిషేధిస్తూ గడ్డర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఎఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఏడుకొండలు, నాయకులు కాలా సాయిబాబా, కాల ప్రసాద్, కాలా జయ రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా ఆదిత్య

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆదిత్య

వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్య దర్శిగా మామిడి కుదురుకు చెందిన కటకంశెట్టి విజయ ధర్మ ఆదిత్య కుమార్ నియమితులయ్యారు ఈ మేరకు ఆదిత్య ను నియమిస్తూ అధిష్టానం శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ సీఎం జగన్, జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ పినిపే విశ్వరూప్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు లకు ఆదిత్య కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

కొవ్వూరులో చోరీ

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరులోని దగ్గు వారి వీధిలో 30వ తేదీ రాత్రి నాగరాజు వెంకటరమణ అనే వృద్ధురాలి ఇంట్లో చోరీ జరిగింది. వెంకటరమణ ఒంటరిగా జీవిస్తోంది. ఈ నెల 30వ తేదీన ఎప్పటిలాగే పనులు చక్కబెట్టుకుని రాత్రి నిద్రకు ఉపక్రమించింది. తెల్లవారేసరికి బీరువాలో ఉన్న మూడు బంగారు గొలుసులు, నాలుగు ఉంగరాలు, రూ.18వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ ఆర్ సాంబమూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి కలవచర్ల సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రగాయాలు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరుకు చెందిన బిక్కిన సత్య భాస్కరరావు(70) భార్య పాపాయమ్మతో కలిసి మోటార్ సైకిల్‌పై పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శుభకార్యానికి బయలుదేరారు. మార్గమధ్యలోని కలవచర్ల సెంటర్లో విశాఖపట్నం వైపు వెలుతున్న ఐసర్ వ్యాన్ వీరి వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో సత్య భాస్కరరావు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అతని భార్య పాపాయమ్మను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటు తరచూ భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం. మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన పైడిశెట్టి దుర్గాభవానికి విజయవాడకు చెందిన పైడిశెట్టి వీర వెంకట దుర్గా గణేష్‌తో ఏడేళ్ల క్రితం వివాహం అయింది. వివాహ సమయంలో కట్న కానుకలతో పాటు లాంచనాలతో కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్ని సంవత్సరాలు సజావుగా సాగింది. ఇటీవల కాలంలో దుర్గా గణేష్ భార్య దుర్గభవానీని అదనపు కట్నం తేవాలంటూ ప్రతిరోజు వేధించడంతో భర్త పెట్టే బాధలు భరించలేక ఆమె శనివారం పుట్టింటికి వచ్చింది. అనంతరం ఆమె స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు .

రోడ్డు ప్రమాదంలో రైతు మరణం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216(ఎ) జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం రైతు మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మూలస్థాన అగ్రహారానికి చెందిన తోలేటి నారాయణమూర్తి (44) గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం తన పశువులకు దాణా నిమిత్తం సైకిల్‌పై జొన్నాడ వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి దాణా బస్తాతో తన స్వగ్రామం చేరుకునే తరుణంలో జాతీయ రహదారిపై వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుకగా వస్తున్న ట్రావెల్ బస్సు సైడ్ లగేజీ డిక్కి డోర్ రైతు సైకిల్‌ను ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే నారాయణమూర్తి మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించామన్నారు. మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కన్నీటి గోదారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉప్పొంగుతూ... ఉరకలేసే గోదావరి అందం ఎవరినైనా కట్టిపడేస్తుంది. ఇలాంటి గోదావరిలో స్నానం చేయాలని, ఈత కొట్టాలని ఎవ్వరికైనా అనిపిస్తుంది. ఈత సరదా కొన్ని సార్లు ప్రాణాలను హరిస్తోంది. ఆయా కుటుంబాల్లో కన్నీరును నింపుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ శివారు సలాదివారి పాలెం వద్ద గౌతమి గోదావరి నది పాయలో ఈ నెల 26న స్నానానికి దిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. 27న పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే ఒడలరేవు వద్ద ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వీరంతా 20 ఏళ్లలోపు వయస్సు వారే. రెండు రోజుల వ్యవధిలో చోటుచేసుకున్న ఈ విషాదఘటనలు ఉమ్మడి జిల్లా వాసులను మనస్తాపానికి గురిచేశాయి. తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చాయి. ఘటన జరిగిన అనంతరం అధికార యంత్రాంగం హుటాహుటిన చర్యలు తీసినా ఏ ఒక్కర్ని రక్షించలేకపోయారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపశమనం కోసం పలువురు నదిలో స్నానాలకు దిగుతున్నారు. అయితే ప్రవాహంపై సరైన అవగాహన లేక ఇలా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నా ఎక్కడా అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, యువతకు అవగాహన కల్పించడం, ఆయా ప్రాంతాల్లో నిఘా వంటివి చేపడితే చాలా వరకూ ప్రమాదాలను అరికట్టొచ్చు.

రాజకీయాల్లోకి థియేటర్లు

సినీ థియేటర్ల వ్యవహారం చినికిచినికి గాలివానలా మారింది. చివరికి ఇది కూడా రాజకీయరంగాన్ని తెరపైకొచ్చింది. జిల్లా కేంద్రంగా మొదలైన థియేటర్ల బంద్ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు' విడుదల నేపథ్యంలో కుట్ర జరిగిందని స్వయంగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడం సర్వత్రా చర్చనీయాంశమైంది. బంద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించామని, నివేదిక అనంతరం చర్యలుంటాయని ఆయన బహిరంగంగానే హెచ్చరించారు. ఆయన ఈ ప్రెస్‌మీట్ నిర్వహించిన మరుసటి రోజునుంచే థియేటర్లపై అధికారుల దాడులు జరిగాయి. జెసి స్థాయి అధికారి స్వయంగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. చివరికి ఈ వివాదానికి అత్తి సత్యనారాయణను బాధ్యుడిని చేస్తూ జనసేన పార్టీ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం పవన్ పట్ల వ్యవహరించిన విధానాన్ని చూసి ఇంతకు గగ్గోలు పెట్టిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి భిన్నంగా వ్యవహరించడంపై కార్యకర్తల్లోనే ఆందోళన కల్గిస్తుంది.

పన్నుల పెంపు కోసం సర్వే

ఎన్నికల హామీలు అమల్లో ఇప్పటికే ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం పట్టణ ప్రజలపై పన్నుల మోతకు రంగం సిద్ధం చేసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు పన్నుల పెంపునకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా సర్వే చేయిస్తోంది. ఎలాంటి సమాచారం లేకుండానే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 శాతం మేర పన్నులను పెంచింది. ఇప్పుడు మరో 20 శాతం పన్ను పెంపునకు సిద్ధపడుతోంది. జూన్ 15 తేదీ నాటికి పట్టణాల్లోని ప్రతి ఇంటికి సర్వే చేసి, కొలతలు తీసుకుని పన్నులు పెంచేందుకు యోచిస్తోంది. గతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం ఇంటి పన్నులు విధించడానికి ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధించే నూతన చట్టాన్ని తెచ్చింది. ఈ మేరకు జీఓ 198ను విడుదల చేసింది. ప్రజల ఆందోళన ఫలితంగా ప్రతి సంవత్సరం 15 శాతం మాత్రమే పెంచుతామని నాడు ప్రభుత్వం చెప్పింది. ఆస్తి విలువ ఆధారిత విధానం రద్దు చేయాలని కోరినా గత ప్రభుత్వం మొండిగా నిరాకరించింది. కూటమి పార్టీలు ఎన్నికల్లో, మేనిఫెస్టోలో ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నుల భారాలు వేయబోమని హామీ ఇచ్చారు. కాని నేడు మాట తప్పి ప్రజలకు సమాచారం చెప్పకుండా ఏప్రిల్ నుంచి 15శాతం ఇంటి పన్ను పెంచింది. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు మరో 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచడానికి మొగ్గుచూపింది. సర్వే ద్వారా అదనంగా చిన్న గది కట్టినా, రేకుల షెడ్డు నిర్మించినా, చిరు వ్యాపారం చేసుకుంటున్నా నిబంధనల పేర ఇంటి పన్నులను మార్చేందుకు సిద్ధపడటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఉద్యోగులు

బాలబాలాజీ ఆలయంలో నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

కొత్తపేట మండలం రాకుర్తివారిపాలెంకు చెందిన జక్కంశెట్టి రాంమోహన్ వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించి శాశ్వత అన్నప్రసాద ట్రస్ట్ కు రూ 10,116, వేల్పురి వాసులు రెడ్డి అపర్ణ కుటుంబ సభ్యులు రూ.10వేలు విరాళా లు సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణరాజు శనివారం తెలిపారు. దాత కుటుంబాలకు అర్చకులు ఆశీర్వచనం అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటములు అందజేసినారన్నారు.

బాల బాలాజీ ఆదాయం రూ.4.03 లక్షలు

బాల బాలాజీ దేవస్థానానికి శనివారం వివిధ విభాగాల ద్వారారూ రూ.4,03,024 ఆదాయం రాగా ,ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.20,116, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.90,835 ఆదాయం సమకూరిందని సహాయ కమిషనర్ తెలిపారు. అన్నప్రసాద ట్రస్టుకు మాకనపాలెం వాసులు మద్దాల మహేష్ కుటుంబ సభ్యులు 150 లీటర్ల పెరుగు సమర్పించారని తెలిపారు. 5,800 మంది యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకోగా 3,000 మంది ు అన్న ప్రసాదము స్వీకరించారన్నారు

44వ రోజుకు రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - మండపేట

జడ్‌పి హై స్కూల్ కాంపౌండ్ వాల్ కట్టే వరకు శ్రీవాణి పోరాడుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం 44వ రోజుకు చేరుకుంది. కేశవరం జడ్‌పి హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ఆమె నిరసన తెలిపారు. నాయకురాలు వల్లూరి శ్రీవాణి మాట్లాడుతూ ఆక్రమణలకు గురవుతున్న పాఠశాల ప్రహరీ నిర్మాణం జరగాలని 44 రోజులు నుంచి పోరాడుతున్న అధికారులు నేటి వరకు సమస్యను పరిష్కరించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రహరీ నిర్మాణం కట్టే వరకు ఈ దీక్ష కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి హై స్కూల్ ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని శ్రీవాణి కోరారు.

చిరు ఉద్యోగులపై కక్ష సాధింపు తగదు

సిఐటియు జిల్లా కార్యదర్శి కృష్ణవేణి

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేటలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

పిచ్చికుల మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించినట్టు చిన్న ఉద్యోగులపై కక్ష సాధింపులు తగవని సిఐటియు జిల్లా కార్యదర్శి కృష్ణవేణి అన్నారు. రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన గౌరీ అంగన్‌వాడీ విధులు నిర్వహిస్తున్న ఆమెకు విధులు నుండి తొలగించినట్లు షోకజ్ నోటీసులు ఇచ్చారని, ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని ఆమెను యథావిధిగా విధులను నిర్వహించుకునేలాగా కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీలకు తమ న్యాయం చేస్తామన్నారు న్యాయం చేయటమంటే ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. ఒక రేషన్ కార్డు లేకపోతే ఉద్యోగం తొలగిస్తారా అని ఆమె ప్రశ్నించారు వెంటనే స్థానిక శాసనసభ్యులు స్పందించి వెంటనే ఆమె విధులకు ఆటంకలకుండా చూడాలని కోరారు.

2న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా

ప్రజాశక్తి - రావులపాలెం

జూన్ 2న మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఈ నెల 2న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డేగ ప్రభాకర్ పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం రావులపాలెం లో జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలులో భాగంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదం మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు పల్లెలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణా నికి రూ.4 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ ఆమోదించినట్లు గుర్తుచేశారు, ఐతే పెరిగిన ఇల్లు నిర్మాణ ఖర్చులు రీత్యా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి సత్తిబాబు, మండల, నియోజవర్గ, మహాసభల షెడ్యూల్ ప్రవేశపెట్టారు, జూన్ నెలాఖరులోపు మండల, నియోజకవర్గ మహాసభలు పూర్తి చేయాలన్నారు. జులై 19 ,20, 21 న జిల్లా మహాసభ అమలాపురం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగా డేలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - ఆలమూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా డేలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎంపిడిఒ ఎ.రాజు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతులను శనివారం ఆయన పరిశీలించారు. శిక్షణ పొందిన అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అంతా గ్రామాల్లో పర్యటించి యోగా డే ఆవశ్యకతను వివరించాలన్నారు. విద్యార్థులను సైతం ఈకార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఒ రాజు ఆదేశించారు. అలాగే యోగా డే ఆవశ్యకతను పలు గ్రామ సచివాలయాల్లో ఆయన వివరించారు. అనంతరం యోగాలో శిక్షణ పొందేందుకు నమోదు చేసుకున్న అశావహుల వివరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వి.వేణి, ఎస్.వీర్రాజు, సుభాష్, కృష్ణ, గుమస్తా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A. 450/2024 in O.S.246/2011

Between:
Allada Saraswathi @ Polamarasetti Saraswathi & another ...Petitioners/Plaintiffs
And:
Allada Seetha & others ...Respondents/Defendants

NOTICE

To,
R-3: Challa Padmavathi, W/o. Sudhakar, Hindu, aged 62 years, Housewife, R/at P & T Colony, Rajahmundry, East Godavari District
R-4: Nakkina Varalakshmi, W/o. Sivakumar, Hindu, aged 48 years, Housewife, R/at. Ranasthalam, Srikakulam.

Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A. against both of you and the Hon'ble Court was pleased to order notice to R-3 & R-4 and the matter stands posted to **18-06-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the afore said Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
G. PRASADA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9248544949.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 9/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ...*Plaintiff*
AND
D-1: Koripalli @ Vipparthi Leela Rani, W/o. Vipparthi Manikantababu, D/o. Nageswara Rao, D.No. 43-4-11, Churchpeta, Rajahmundry - 533101, East Godavari District.
D-2: Vipparthi Manikantababu, S/o. Chitti Ramarao, D.No. 17-162, Gollapeta, Industrial Dowlaiswaram, Rajahmundry Rural - 533 124, East Godavari District.
D-3: Katta Narayana Kumar, S/o. Nageswara Rao, D.No. 5-59/E, 1st Street, Babanagar, Aava Road, Rajahmundry Urban - 533101, East Godavari District.
...1, 2, 3rd Defendants

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-6-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

ఉద్యాన పరిశోధనాకేంద్రం శాస్త్రవేతలతో విద్యార్థులు

ఘనంగా రైతు సదస్సు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ఉద్యాన పరిశోధనా స్థానం నందు శుక్రవారం నాలుగవ సంవత్సరం విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రామీణ కృషి పని అనుభవం చివరి అంకంగా ఘనంగా రైతు సదస్సు నిర్వహించారు. విద్యార్థులు నూతన ఉద్యాన సాగులో వివిధ సాంకేతికతలు నూతన ఉద్యాన సాంకేతికత లను ప్రదర్శించారు. పూర్వపు అధిపతి డాక్టర్ ఎన్‌బివి.చలపతిరావు, ప్రస్తుత పబ్లిక్ రిలేషన్‌షిప్ అధికారి విద్యార్థులను ఉద్దేశించి పలు అంశాలు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగాబత్తుల శాంతా కుమారి, సుబ్బారావు, ఎంపిటిసి సభ్యురాలు సత్యవతి, వానపల్లి, బండారులంక, ముంగండ గ్రామాల అభ్యుదయ రైతులు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ముత్యాల నాయుడు, శాస్త్రవేత్తలు బి.నీరజ, గోవర్ధన్, ఎ.కిరీటి, పి.అనూష రైతులు పాల్గొన్నారు.

50 శాతం సబ్సిడీతో పశువుల దాణా

ప్రజాశక్తి - జగ్గంపేట

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణా అందిస్తోందని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం మండలంలోని ఇర్రిపాక రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీపై రైతులకు దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు రకమైన రూ.1,110 విలువ చేసే దాణాను రూ.555కే పాడి రైతులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి వినోద్, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా రాణించాలి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

మహిళలు ఆర్థికంగా రాణించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ సిహెచ్ఎస్‌కె.దుర్గా దేవి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ఎస్‌కె.దుర్గాదేవి ఆధ్వర్యంలో కొండవరంలో కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు అనే అంశాలమీద బాలికలకు అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిర పడడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లేదా బాల్య వివాహంపై ఎవరికైనా సమాచారం తెలిసినా 1098, లేదా 112కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

మహారాజశ్రీ వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కాకినాడ
(మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), కాకినాడ వారి కోర్టులో సంబంధించిన కేసు)
I.P. No. 4 / 2025

Between:
Md.షరీఫ్, S/o. Md.గౌస్, జగన్నాధపురం, కాకినాడ ...పిటీషనర్
మరియు
గ్రంధి రామకృష్ణ మరియు ఆరుగురు ...రెస్పాండెంట్స్

కాకినాడ కాపురస్తులు మహమ్మద్ షరీఫ్, తండ్రి: మహమ్మద్ గౌస్ తనను ఇన్‌సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో పై నెంబరు గల పిటిషన్ I.P. No.4/2025ను కాకినాడలో వెకేషన్ సివిల్ జడ్జి వారి కోర్టులో రెస్పాండెంట్లు అయిన కాకినాడ కాపురస్తులు (1) గ్రంధి రామకృష్ణ, S/o. వెంకట రామారావు, (2) శ్రీమతి ఏటూరి లోవతల్లి, W/o. వీరబాబు, (3) గంగిరి నాగేశ్వరరావు, S/o. అప్పన్న, విశాఖపట్నం కాపురస్తురాలు (4) శ్రీమతి సయ్యద్ అనీష్ సుల్తానా, W/o. షేక్ షకీల్ అహ్మద్, (5) సయ్యద్ బాజీఖాన్, S/o. తెలీదు, (6) వసంతుల ప్రతాప్ నాయుడు, S/o. సన్యాసినాయుడు మరియు (7) నీలి శ్రీనివాసరావు, S/o. తెలీదు, అనువార్లపై పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్‌లో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో సదరు అభ్యంతరములను కాకినాడ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో దివి **11-07-2025** సం॥రం ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనిచో శ్రీ కోర్టువారు పై పిటిషన్‌ను పరోక్షములో తీర్మానించెదరు. కావున అందరికి తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
S.K.మొహిద్దీని, S. ఏజాజుద్దిన్
న్యాయవాదులు, డో.నెం.20-4-27, మొహిద్దిన్ వీధి
కాకినాడ-533 001
కాకినాడ ది.30-05-2025
సెల్: 9440109900

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 10/2023

Between:
MCV Vehicle Finance, rep. by its Manager, S.Shyamalarao ...*Plaintiff*
Chikkala Pavan Kumar and Others ...*Defendants*
D-1: Chikkala Pavan Kumar, S/o. Govind, D.No. 17-22/1-26, Aademmadibba, Subbarayapuram, Rajahmundry 533101, East Godavari District.
...1st Defendant

పై నెంబరు దావాలో 1 ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-6-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎ.రాజీవ్ రత్నం**
31-5-2025 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the IV Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 924/2024

Between:
Bank of India, Jawahar Street, Kakinada, rep. by its (Duly constituted Attorney) Chief Manager ...*Plaintiff*
AND
Beere Baby Saroja and Others ...*Defendants*
To:
D-1: Beera Baby Saroja, W/o. Beera Sudhakar, President, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-2: Beera Sangeetha, D/o. Beera Raju, Secretary, D.No. 58-11-33/1, Saivani Mahila Swashakti Sangham, Bodduvari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-3: Barri Priyanka, D/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-4: Beera Sukanya, D/o. Beera Sudhakar, Member, D.No. 58-11-33/1, Bodduvari Street, Jagannaickpur, Kakinada.
D-5: Barri Tulasibai, W/o. Hariswamy, Member, D.No. 58-11-6, Bhupathi vari Street, Jagannaickpur, Kakinada.
D-6: Barri Tulasi Devi, W/o. Barri Sankara Rao, Member, D.No. 58-10-2, Near Krishna Temple, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-8: Vipparthi Sailu, W/o. Kanth Kiran, Member, D.No. 58-11-30/A, Bhupathivari Street, Valandapeta, Jagannaickpur, Kakinada.
D-9: Badeti Eswaramma, W/o. Nookaraju, Member, D.No. 58-3-12, Pendurti vari Street, Jagannaickpur, Kakinada.
D-10: Rachuri Chitti, D/o. Rachuri Apparao, Member, D.No. 37-6-46, Near Udipi Lodge, Tilak Street, Kakinada.

వాది బ్యాంకు వారికి రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులైన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 17-06-2025వ తేదీకి వాయిదా వేసినారు.** మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరచు కొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.IMAM MOHIDDIN
Advocate, Kakinada
Cell: 98481 92759

ఎంఎస్‌డి కళాశాలకు నాక్ గుర్తింపు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నాక్ బి ప్లస్ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి తెలిపారు. 4వ సైకిల్‌లో జరిగిన ఈ విజిట్‌లో 2.72 స్కోరుతో కళాశాల విజయవంతంగా బి ప్లస్ గ్రేడ్‌ను సాధించిందన్నారు. ఇది 3వ సైకిల్‌లో సాధించిన బి గ్రేడ్2.37 స్కోరు కంటే అధికం అన్నారు. ఈ గ్రేడ్ నాణ్యమైన విద్యను అందించడంలో కళాశాల నిబద్ధతకు, నిరంతర అభివృద్ధి పట్ల కళాశాల అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.అనంతలక్ష్మి, ఎం.వసంతలక్ష్మి అభినందించారు.

ఉపాధి కార్మికులకు తాగునీరు అందించాలి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ అన్నారు. శనివారం అమీనాబాద్‌లో కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరు వారాలగా కూలీల బకాయి సొమ్మును చెల్లించలేదని, పని ప్రదేశాల్లో తాగునీరు పనిముట్లు సరఫరా సక్రమంగా అందడం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ పని చేస్తున్న కార్మికులకు తాగునీరు పనిముట్లు అందించకపోవడం అధికారుల వైఫల్యం అన్నారు. కష్టించి పని చేస్తున్న ఉపాధి కూలీలకు బకాయి బాకీలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు ఉన్నారు.

వైసిపి యూత్ వింగ్ కార్యదర్శిగా గోవింద్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వైసిపి రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శిగా కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ యువతలో మంచి పట్టు కలిగిన గోవింద్ బాబుకు పదవి లభించడం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కషి చేస్తానన్నారు.



అంబాజీపేట పరిధిలో సమస్యలపై సిఎంకు విన్నవిస్తున్న సత్యనారాయణ

కేన్సర్ బాధితులకు పింఛను ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజలు ఎక్కువగా కేన్సర్ బారిన పడుతున్నారని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబాలకు పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని జిల్లా పర్యటనకు విచ్చేసిన సిఎం చంద్రబాబుకు పి.గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ శనివారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఎంపిడిఒ ఆఫీసు పక్కన 2018లో మంజూరు చేసిన అన్న క్యాంటీన్ భవనం పునాదులు వరకు వచ్చి నిలిచిపోయిందని, ఆ భవన నిర్మాణం పూర్తి చేసి అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. 2018 లో టిడిపి హయాంలో మండల రెవెన్యూ కార్యాలయంలో నూతన భవన నిర్మాణం నిలిచిపోయిందని, ఆ భవనం నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలో తీసుకు రావాలని సిఎంను కోరారు.

సిఎంకు స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు

అమలాపురం: జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం చంద్రబాబుకు సిహెచ్.గున్నేపల్లి లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నందు జిల్లా ఇన్చార్జి మంత్రి కె. అచ్చెన్నాయుడు, మంత్రులు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎంఎల్‌సి పి.రాజశేఖరం, ఎంఎల్ఎలు అయితా బత్తుల ఆనందరావు, బండారు సత్యానంద రావు, గిడ్డి సత్యనారా యణ, దేవ వరప్రసాద్, నిమ్మకాయల చిన్న రాజప్ప, అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సిలు చిక్కాల రామచంద్రరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, చైతన్య రాజు మాజీ జిల్లా పరిష త్ ఛైర్మన్ నామాన రాంబాబు అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు సర్పంచ్ దొరబాబు నాయకులు తదితరులు ఘన స్వాగ తం పలికిన వారిలో ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆదివారం 132 కెవి రామచంద్రపురం నుంచి కొత్తపేట, ముమ్మడివరం 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం 132 కెవి డబల్ సర్క్యూట్‌లో పాడై పోయిన టవర్లు తొలగించి కొత్త టవర్ వేసేందుకు 33 /11 కెవి లైన్ క్రాసింగ్ వుండటం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాల రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం మండలంలో ద్రాక్షారమం సెక్షన్‌లో 11 కెవి తాళ్లపాలెం ఫీడర్ మీద గల నెలపర్తిపాడు, గణపతి నగరం , మామిడిగుంట, జికె పాలెం, జగనన్న కాలనీ గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఆయన తెలిపారు.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం, కొత్తపేట, డోర్ నెం. 2-76 కు చెందిన మట్ల సత్తిబాబు గారి భార్య మట్ల శివ లక్ష్మి కు చెందిన కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం తాలూకు డోర్ నెం. 3-80 సమీపంలో గల చ॥గ॥లు 97 లు నివేశన స్థలం నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1677/2011, ది. 30-5-2025వ తేదీన చేబ్రోలు నుండి పిఠాపురం ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాము.

మట్ల శివ లక్ష్మి
W/o. సత్తిబాబు, డోర్ నెం. 2-76,
చేబ్రోలు, గొల్లప్రోలు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8639082788

Before the Hon'ble District Consumer Commission II Rajamahendravaram, Andhra Pradesh
I.A. No. 141/2025 in **C.C. No. 30/2025**

Between:
O. Mahalakshmi, S/o Veerraju, Hindu aged years, Occ: Asst public prosecutor R/o: Sravanthi Apartment, Prakash nagar, and Rajamahendravaram -533101.
...PETITIONER/COMPLAINANT
AND
M/S. think and learn Pvt Ltd, being rep. by its directors and Others
...Respondents/ Opposite Parties
6. BYJU'S Tuition Centre - Rajahmundry, Rep by its manager, C/o 36-12-4, Sabbarapu, Guttulavari St, Innespeta, Rajamahendravaram, Andhra Pradesh 533101.
...6th Respondent/ Opposite Parties

NOTICE

Please take notice that the above petitioner filed the above against you and you are hereby summoned to appear in this Commission in person or by a pleader **on the 05-06-2025 at 10.30 A.M.** to answer the same with out fail other wise the Hon'ble Commission will pass the orders against you.
By Commission Order
A.SAI KIRAN KUMAR
Advocate, Rajahmundry
Rajahmundry E.G.Dist., A.P.
27-5-2025 Cell: 9703331555

పురపాలక సంఘ కార్యాలయము, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 5(5)/2025/ఇ1 తేది.31-05-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ షార్టు టెండరు నోటీసు

కొవ్వూరు కోర్టు ఆవరణలో మొత్తము రూ. 22.47 లక్షల విలువ గల అంచనాలతో టాయిలెట్స్ నిర్మించు పనిని అత్యవసరముగా చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ పామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.31-05-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 4.00 లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.09-06-2025న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము